
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను



శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 33 | కర్నూలు | మంగళవారం 25 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా పయనం

ఐటి నుంచి ఎఐ రివల్యూషన్ దిశగా అడుగులు
రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
గత ఐదేళ్ల పాలనలో అన్నీ అధ్వాన్న పరిస్థితులు
రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాం
విశాఖ సటీల్ ప్రైవేటీకరణను నిలువరించాం
పెనషన్లను నాలుగువేలకు పెంచి ఠంచన్‌గా ఇస్తున్నాం
సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు
బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
మధ్యలోనే సభనుంచి నిష్క్రమించిన జగన్,వైకాపా సభ్యులు



అమరావతి,ఫిబ్రవరి24 (శ్రీచక్ర) సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు. సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుఉద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామని.. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభ మయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది.



అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ.



6.5 లక్షల కోట్ల పెట్టబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ నిర్వహించాం.

# రెండేళ్లు పూర్తి చేసుకన్న రాష్ట్ర గవర్నర్

## వివాద రహితుడుగా జస్టిస్ అబ్దుల్ నజీర్

అమరావతి,ఫిబ్రవరి24(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ రెండేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 24న ఆయన ఎపి గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆయన చేత ఆనాటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీకి మూడో గవర్నర్‌గా సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ అయిన మూడో న్యాయమూర్తిగా నజీర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 జనవరిలో పదవీ విరమణ చేసిన ఆయన ఫిబ్రవరి మాసాంతానికి ఒక రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేయటం విశేషం. ఆనాటి ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. అప్పటి వరకు రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగిన బిశ్వ భూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమితులు కావడంతో నజీర్ ప్రమాణం చేశారు. గత రెండేళు ్లగా నజీ÷– వివాద రహితుడిగా పేరు సంపాదించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఏనాడూ తలదూర ్చలేదు. అనేక రాష్ట్రాల్లో గవర్న ర్లపైవిమర్శలు వస్తున్న క్రమంలో ఇక్కడ మాత్రం నజీర్ ప్రశాంతంగా ఉంటూ...తన విధుల్లో నిమగ్న మయ్యారు. 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో జన్మించిన అబ్దుల్ నజీర్.. మంగ ళూరులో న్యాయవిద్యను అభ్యసిం చారు. 1983లో కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో అడ్వకేట్ గా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2003 మే నెలలో కర్ణాటక హైకోర్టు అడిషనల్ న్యాయమూర్తిగా నియమి తులయ్యారు. ఆ తర్వాత అదే హైకోర్టులో పర్మినెంట్ న్యాయ మూర్తిగా అవకాశం చేజిక్కించు ్కకున్నారు. కర్ణాటక హైకోర్టు



న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తూనే 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పదోన్నతి లభించింది. అలా సుప్రీంలో పద వీవిరమణ పొందాక నేరుగా ఎపి గవర్నర్‌గా నియమితు లయ్యారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న గవర్నర్ నజీ÷–కు సిఎం చంద్రబాబు సహా అంతా అభినందనలు తెలిపారు.

# ప్రారంభమైన ఎపి అసెంబ్లీ సమావేశాలు

## తొలిరోజు ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం

## మొక్కుబడిగా హాజర్యి నిష్క్రమించిన జగన్

అమరావతి,ఫిబ్రవరి24(శ్రీచక్ర) ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఈ సంద ర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే జగన్ సహా వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు హాజ ్యయ్యారు. వీరంతా గవర్నర్ ప్రసం గానికి అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. ఐదు నిముషాలు నినాదాలు చేసిన అనంతరం వైఎస్ జగన్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆయన వెంట వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లిపోయ వారు. గవర్నర్ ప్రసంగం కొనసాగ`తుండగానే వారు నిష్క్రమించారు. గవర్నర్ ప్రసంగానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అడ్డుత గులుతూ.. నినాదాలు చేశారు. 'ప్రజా స్వామ్యాన్ని కాపాడండి.. ప్రతిపక్షాన్ని



గుర్తించండి' అంటూ నినాదాలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై గవర్నర్ మాట్లాడారు. ప్రజల గొంతు వినాలంటే ప్రతిపక్షం హోదా ఇవాలంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాల మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగించారు. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. జగన్ తన సీట్‌లోనే కూర్చొని చూస్తున్నారు. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేసారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జగన్ పక్క పక్కనే కూర్చొని చూస్తున్నారు. కొద్దిసేపు నినాదాలు చేసి సభ నుంచి వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌ఏలు వెళ్లిపోయారు. అసెంబ్లీ బయట వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వానికి చిన్న చూపని, ప్రతిపక్ష హోదా కల్పించాలని మొదటి నుంచి కోరుతున్నామని అన్నారు. ప్రతిపక్షం అంటే ప్రజా పక్షం అని గుర్తుంచుకోవాలన్నారు. రైతుల సమస్యలపై గొంతూ విప్పాలంటే మాకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. రైతు సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ఉన్నవి రెండే పక్షాలు ఉన్నపుడు.. వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని బొత్స సత్యనారనాయణ అన్నారు. ప్రజల సమస్యలపై గొంతెత్తాలంటే ప్రతిపక్ష హోదా ఉండాలన్నారు. గవర్నర్ ప్రభుత్వానికే కాదు.. ప్రతిపక్షానికి కూడా అండగా నిలబడాలని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అధికార పక్షానికి 11మందిని ఎదుర్కొనే సత్తా లేదా అని ప్రశ్నించారు.

# భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

## వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం

## ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని

## గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

భోపాల్,ఫిబ్రవరి24(శ్రీచక్ర) : భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15–20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉ ందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు.

# ప్రతిపక్షహోదా అడిగితే వచ్చేది కాదు

## ప్రజలు ఇస్తేనే అది వస్తుంది

## జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్



అమరావతి,ఫిబ్రవరి24 (శ్రీచక్ర) :ఆరోగ్యం బాగాపోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలనుకోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉ ద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయిపో యిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదనా ్నరు. వైసీపీ హుందాగా వ్యవహరి ంచాల్సిన అవ సరం ఉందని సూచిం చారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమ యం కేటా యించాలో కేటాయిస్తారని తెలిపార ు. డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలి చినా ప్రోటోకాల్ కాదని నేను సున్ని తంగా తిరస్కరించా. ఓట్లు శాతం గు రించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మ నీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధ నల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రభ ుత్వం కూడా పోరాడుతో ందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు.

# సభ్యత్వాలు పోతాయనే సభకు హాజరు

## జగన్ మొక్కుబడి హాజరుపై మండిపడ్డ అచ్చన్నాయుడు

అమరావతి,ఫిబ్రవరి24(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు అలా వచ్చి వెళ్లిన వైకాపా ఎమ్మెల్యే వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. హాజరు కోసమే సభకు వచ్చారని తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నట్లు తెలిపారు. 'వైకాపా నేతల తీరు అటెండెన్స్ వేయించుకుని వెళ్లినట్లుంది. సభ్యత్వాలు పోతాయనే భయంతోనే వచ్చారని భావిస్తున్నాం. హాజరు కోసమే సభకు వచ్చారని తేలిపోయింది. అవినీతి, అబద్ధాల పునాదులపై ఆ పార్టీ పుట్టింది. గతంలో చెప్పిన అవాస్తవాలనే మళ్లీ చెబుతున్నారు. సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడుతారని భావించాం. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామనడం ఎక్కడా చూడలేదు. అబద్ధాలను చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు. 11 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష హోదా అడగడం హాస్యాస్పదం. సీనియర్లు కూడా జగన్‌కు వత్తాసు పలకడం దురదృష్టకరం అని అచ్చెన్నాయుడు తెలిపారు.

# పిజిఆర్ఎస్ అంశంపై డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు సమీక్షలు నిర్వహించుకోండి

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 13 వినతులు



కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజావ్యదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. 15వ వార్డు బుధవారపేట నగరపాలక ప్రాథమిక పాఠశాలను అద్దె భవనంలో పైగా పై అంతస్తులో కాకుండా, పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలని జై భీమ్ దళిత వికాస సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి హరికృష్ణ, తదితరులు విన్నవించారు. 19వ వార్డు మారుతి నగర్, టైపిస్ట్ కాలనీ వాసుల ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉందని, జాతీయ రహదారి నుండి సుద్దవాగు వరకు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు తిమ్మయ్య, నరసింహులు, రవికుమార్, చాంద్ భాషా తదితరులు విన్నవించారు. 12 వార్డు బాపూజీ నగర్ ఎస్సీ కాలనీలో రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయారని, త్వరగా పనులు చేపట్టాలని స్థానికులు శేఖర్, రమేష్ బాబు తదితరులు కోరారు. తమకు టిడ్కోలో గృహాలు కేటాయించాలని మరియమ్మ, పి.సుష్మ, ఎం.దేవమ్మ తదితరులు విన్నవించారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మునియప్ప, నాగరాజు, రాజు, మద్దిలేటి వినతిపత్రం సమర్పించారు.

## రాయితీ రుణాల దరఖాస్తుదారులతో ముఖాముఖీ





కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర): రాష్ట్రంలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించే రాయితీ రుణాల పథకానికి సంబంధించి నగరంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో సోమవారం ముఖాముఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో టిపిఆర్ఓ వెంకటలక్ష్మి పర్యవేక్షణలో అధికారులు, బ్యాంకర్లు, దరఖాస్తుదారులతో ముఖాముఖి నిర్వహించి, అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. నగరంలో 1 నుండి 70వ సచివాలయాల పరిధిలో దరఖాస్తు చేసుకున్న 1507 మంది అభ్యర్థులతో సోమవారం ముఖాముఖీ నిర్వహించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు 71 నుండి 105వ సచివాలయాలు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 106వ నుండి 137వ సచివాలయాల పరిధిలో దరఖాస్తు చేసుకున్న మొత్తం 1510 మంది అభ్యర్థులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని టిపిఆర్ఓ వెంకటలక్ష్మి తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారం, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాన్ కార్డు నకలు పత్రాలతో అభ్యర్థులు ముఖాముఖి కార్యక్రమానికి రావాలని టిపిఆర్ఓ వెంకటలక్ష్మి అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎం.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన భద్రతా ఏర్పాట్ల పరిశీలన

నంద్యాల ఫిబ్రవరి 24-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ సోమవారం సాయంత్రం నంద్యాల జిల్లా, శ్రీశైలం దేవస్థానం కు రాక సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తో కలిసి నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ సున్నిపెంట హెలీప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్పెషల్ పార్టీ పోలీసులకు తగు సూచనలు చేశారు. అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు తదితరులున్నారు.



×పిజిఆర్ఎస్ కి సంబంధించి పరిష్కారం చేసిన అర్జీలలో పెండింగ్ లో ఉన్నటువంటి ఆడిట్ లను 3 రోజులలో పూర్తి చేయండి
×పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను తప్పకుండా ఆన్లైన్ పోర్టల్ లో డేట్ ఎంట్రీ చేయాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ అంశంపై డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు సమీక్షలు నిర్వహించుకున్నట్లయితే అర్జిల డిస్పోసల్ లో నాణ్యత మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదోని సబ్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విన్నతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని పలు మార్లు చెప్పినప్పటికీ కూడా ఇంకా ఏట్ టూ వ్యూ లో చూడని అర్జీల కేసుల సంఖ్య ఉండడం ఏంటని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. అర్జీలు వచ్చి 14, 15 రోజులు అవుతున్నప్పటికీ ఇంకా వాటిని చూడకపోవడం ఏంటని, ఇంత నిర్లక్ష్య ధోరణితో ఉండడం ఏంటని , ఈ విధంగా ఉంటే బాధ్యతతో విధులు ఇలా నిర్వహిస్తారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... తహసిల్దార్ దేవనకొండ కు 7 అర్జీలు వచ్చి 14 రోజులు అవుతున్నాయని, జిల్లా మైనారిటీ అధికారి, కర్నూలు కు 3 అర్జీలు వచ్చి 7 రోజులు అవుతున్నాయని, తహసిల్దార్, హోళగుంద కు 2 అర్జీలు వచ్చి 13 రోజులు అవుతున్నాయని, తహసిల్దార్, కల్లూరు కు 2 అర్జీలు వచ్చి 15 రోజులు అవుతున్నాయని, ఉద్యాన శాఖ అధికారి, పత్తికొండ కు 1 అర్జీ వచ్చి 14 రోజులు అవుతున్నాయని , మండల విద్యాశాఖ అధికారి, ఎమ్మిగనూరు కు 1 అర్జీ వచ్చి 14 రోజులు అవుతున్నాయని , వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఆదోని కు 1 అర్జీ వచ్చి 7 రోజులు అవుతున్నప్పటికీ కనీసం అర్జీలు వచ్చి 15 రోజులు అవుతున్న వాటిని చూసే దానికి కూడా సమయం లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు ??? సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... అదే విధంగా ఎవరైనా అధికారుల పేర్లు 3 సార్లకు మించి ఏట్ టూ వ్యూ కేసులలో వస్తే సంబంధిత వారికి ఛార్జ్ మెమో లు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ అంశం పై వారానికి రెండుసార్లు సమీక్ష నిర్వహించుకోకపోతే అర్జిల డిస్పోసల్ లో, రెడ్రెసల్ లో గాని ఎటువంటి నాణ్యత అభివృద్ధి ఉండదన్నారు.. డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు పిజిఆర్ఎస్ అంశంపై సమీక్షలు నిర్వహించుకోవాలని అందుకు సంబంధించిన నివేదికలు కూడా తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మండల సర్వేయర్, కోసిగి మండలంలో 44 అర్జీలు వస్తే అందులో కేవలం 4 మాత్రమే పరిష్కరించి 90 శాతం పెండింగ్ లో ఉంచడం ఏంటన్నారు.. దేవనకొండ 53 శాతం పెండింగ్ లో ఉన్నాయని, మండల సర్వేయర్, పెద్దకడబూరు మండలంలో 50 శాతం పెండింగ్ లో ఉన్నాయని,హోళగుంద, ఎమ్మిగనూరు మండలాల్లో కూడా 40 శాతం పెండింగ్ లో ఉన్నాయన్నారు.. రెవెన్యూ సదస్సులు పూర్తయి చాలా కాలమైనప్పటికీ ఇంకా అర్జీలను పరిష్కరించకుండా పెండింగ్ లో ఉంచడం ఏంటన్నారు.. ఆదోని డివిజన్ లోని మండలాలు ఇందులో వెనుకబడి ఉన్నాయని వాటి మీద ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు.. దేవనకొండ మండలం ప్రతి అంశంలోనూ వెనుకబడి ఉన్నారని కలెక్టర్ దేవనకొండ మండలం తహసిల్దార్ పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలలో పరిష్కారం చేసిన వాటిని ఆడిట్ చేయడంలో కర్నూల్ డివిజన్లో 1731 పెండింగ్ లో ఉన్నాయని, ఆదోని డివిజన్లో 1075 పెండింగ్ లో ఉన్నాయని, పత్తికొండ డివిజన్ లో 730 పెండింగ్ లో ఉన్నాయన్నారు.. ఇందుకు సంబంధించి తహసీల్దార్లు, సర్వేయర్లతో సమీక్ష నిర్వహించుకుని 2,3 రోజులలో ఆడిట్ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. ఆడిట్ కి సంబంధించి సిఎంఓ కార్యాలయం ప్రతి వారం నివేదికలు పంపిస్తున్నారన్నారుసీఎంఓ గ్రీవెన్స్ కి సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 19 అర్జీలు, పత్తికొండ ఆర్డిఓ వద్ద 17 అర్జీలు, కర్నూల్ ఆర్డిఓ వద్ద 14 అర్జీలు, ఏడి సర్వే వద్ద 2 అర్జీలు, డిపిఓ వద్ద 2 అర్జీలు, అసిస్టెంట్ కమిషనర్, దేవదాయశాఖ వద్ద 1 అర్జీ, డిఎస్ఓ వద్ద 1 అర్జీ, ఈఈ ఏపీఎంఎస్ఐడిసి వద్ద 1 అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వద్ద 1 అర్జీ, వక్ఫ్ బోర్డు వద్ద 1 అర్జీ పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను చిప్పగిరి, దేవనకొండ, గూడూరు, హాలహర్వి, క్రిష్ణగిరి, మద్దికేర, ఓర్వకల్లు, మంత్రాలయం, తుగ్గలి మండలాలు ఆన్లైన్ పోర్టల్ లో ఎంట్రీ ఎందుకు చేయడం లేదని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లను ప్రశ్నించారు ?? పిటిషన్లు వస్తున్నప్పటికీ ఆన్లైన్లో ఎంట్రీ చేయకపోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... ఏ అర్జీ వచ్చిన పిజిఆర్ఎస్ పోర్టల్ లో తప్పకుండా డేటా ఎంట్రీ చేయాలన్నారు.. వచ్చే సారి నుండి ఎంట్రీ చేయకపోతే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. ఈ అంశం మీద సీఎంఓ కార్యాలయం నుంచి అడుగుతున్నారని కలెక్టర్ తెలిపారు.. అర్జీలు వచ్చినప్పటికీ ఆన్లైన్లో ఎంట్రీ చేయని మండలాల తహసిల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఎక్స్ప్లనేషన్ కు కాల్ ఫర్ చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా ప్రత్యేక చికిత్సలు సద్వినియోగం చేసుకోండి

### న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి




కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 24 (శ్రీ చక్ర): ఆరోగ్య లోపాలు గల పిల్లల తల్లిదండ్రులు బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా అందించే ప్రత్యేక చికిత్సలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. సోమవారం స్థానిక కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లోని డైస్ సెంటర్ లో ఇంటింటి సర్వే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ వారు ఇంటింటి సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, ఆశ వర్కర్లు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లచే బృందాలను ఏర్పాటుచేసి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో విభిన్న సామర్థ్యం గల పిల్లలు మరియు చిన్న వయస్సులోనే ఆరోగ్య లోపాలు గల పిల్లలను గుర్తించి వారికి బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా చికిత్సలు చేపించడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య లోపాలు గల పిల్లలను ఈ డైస్ సెంటర్ కు తీసుకోని వచ్చి వారికి అక్కడి డాక్టర్ లచే చికిత్స లు చేపించాలన్నారు. పిల్లల తల్లి దండ్రులకు ఈ వైద్య సదుపాయల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీసర్ భాస్కర్, డైస్ సెంటర్ ప్రోగ్రాం ఆఫీసర్ శైలేష్ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ ఇర్ఫాన్, డాక్టర్ సృజ , ఐ. సి. డి. ఎస్. అధికారి శారద, న్యాయవాది లక్ష్మి నారాయణ, రాయ పాటి శ్రీనివాసులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ హేమంత్, ఏ. ఎన్. ఎం లు, అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటాం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర): ఇసుక అక్రమ రవాణా చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషతెలిపారు.సోమవారం సాయంకాలం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ శాండ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల ప్రకారం ఉచిత ఇసుక ను సాధారణప్రజల గృహనిర్మాణాల అవసరాలకు అనుమతి ఇవ్వాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకూడదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఎవరైనా అక్రమంగా ఇసుకను సేకరించుకొని వ్యాపారం చేస్తున్న , సరిహద్దులు దాటిస్తున్న వారి వాహనాలను వెంటనే సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల , గ్రామ సెక్రటేరియట్ అధికారుల తో ఏర్పాటు చేయ బడిన టీంల సహాయంతో మెరుపు దాడులు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. డివిజన్ స్థాయి సమావేశాలను నిర్వహించుకొని ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరుగుతూ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీవోలను ఆదేశించారు. నదులు, వాగులు దగ్గర ఉన్న త్రాగునీటి సరఫరా కేంద్ర ప్రాంతాల లో ఇసుక త్రవ్వకాలకు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. అటువంటి ప్రదేశాల్లో ఇసుక త్రవ్వకాలు జరుగుతూ ఉంటే వాహనాలను సీజ్ చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య , అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , డి.ఎస్.పి రవీంద్రబాబు , డిఎస్పి ఉష శ్రీ,డిడిమైన్స్‌రవిచంద్ర,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిటిసి శాంత కుమారి ,డిపిఓ భాస్కర్ , ఇరిగేషన్ ఈఈ శైలేశ్వర్, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ఎగ్జిక్యూటివ్ఇంజనీర్‌కిషోర్‌రెడ్డి , కర్నూలు తాలూకా సిఐ కోడుమూరు సిఐ,సబ్ కలెక్టర్ ఆదోని , ఆర్డిఓ లు పత్తికొండ మరియు కర్నూలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## మినిస్పల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

### ×సేవా సమితి అధ్యక్షుడు బి.విజయమోహన్ రెడ్డి



కర్నూలు, ఫిబ్రవరి 24 (శ్రీచక్ర): శ్రీఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి తరపున సేవా కార్యక్రమములలో భాగంగా సోమవారం 17 వార్డు మునిసిపల్ కార్మికులకు మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంట్స్ షర్ట్స్ సేవాసమితి గౌరవాధ్యక్షుడు జోగి వెంకటరామిరెడ్డి, అధ్యక్షుడు బి.విజయమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. ప్ర తాపరెడ్డి ,ట్రెజరర్ తిలక్ 17 వ వార్డు కార్పొరేటర్ పద్మలత , జితేంద్ర, నాగార్జునరెడ్డి,గోపాల్ రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో శానిటరి సూపర్ వైజర్ మల్లిఖార్జున వారి సిబ్బంది పాల్గొన్నారు. జోగి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 17వవార్డులో శానిటేషను బాగా చేయాలని 17 వ వార్డును బెస్ట్ కాలనీగాచేయాలనికోరారు.కార్పొరేటరు మాట్లాడుతూ కాలనీలలో పలు అబ్బివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

## కాలినడకతో శ్రీశైలం చేరుకున్న ఎంపీ డాక్టర్ శబరి

నంద్యాల ఫిబ్రవరి 24-నల్లమల అరణ్యంలో సుమారు 40 కిలోమీటర్ల దూరం కాలినడకన సోమవారం ఉదయం శ్రీశైలం చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకు న్నారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం మీదుగా అభయా రణ్యంలో పాదయాత్రతో బైర్లూటి, నాగలూటి, నెక్కంటి పెచ్చెరువు భీముని కొలను కైలాస ద్వారం మీదుగా రెండు రోజుల పాదయాత్రతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం చేరుకొని ముందుగా సాక్షి గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ గోపురం ం పలికారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం పలికి శేష వస్త్రంతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం అందించారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులకు మద్దతుగా మాజీమంత్రి చిక్కాల ప్రచారం...!





కాజులూరు,ఫిబ్రవరి 24( శ్రీచక్ర) మండలకేంద్రమైన కాజులూరు గ్రామంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుఎన్నికల బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి ఓటర్లను తమ కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయా నికి తోడ్పడాలని ఓటర్లను అభ్యర్థించారు. పట్టభద్రులు ప్రతీ ఒక్కరూ పేరాబత్తుల రాజశేఖరానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ కూటమి అభ్యర్థి విజయానికి సహకరిం చాలని ఆయన సూచించారు.చిక్కాలతో పాటు కాజులూరు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సొసైటీ అధ్యక్షులు యాళ్ళ వెంకటరమణ, కాజులూరు నీటి సంఘ డిసి కృష్ణ చైతన్య, మండల జనసేన ప్రచార కమిటీ అధ్యక్షులు చోడిశెట్టి శ్రీనివాస్,కాజులూరు నీటి సంఘం అధ్యక్షులు యాళ్ల సత్యనారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ పెంటపాటి పెద్ది రాజు, వినాయక కరస్పాండెంట్ తిరగట్ల కిషోర్, కూటమి శ్రేణులు సలాది నానాజీ, యాళ్ల కాసులు, చాగంటి స్వామి సుందర రావు, నామా విష్ణు చక్రం, నామ రమేష్,పుల్లెపు నాని,పడాల పాండు రంగారావు, మాస్టార్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన తక్షణమే చేపట్టాలి...!

**రాజకీయ ,నిరుద్యోగ ,ఉద్యోగ, సంక్షేమాని కీలకపాత్ర.**

**మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షులు యాట్ల డిమాండ్.**



రామచంద్రపురం, ఫిబ్రవరి 24(శ్రీచక్ర)రాష్ట్రలో కూటమి ప్రభుత్వం కులగణన తక్షణమే చేపట్టాలని రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు అయిన రామచంద్రపురంలో మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, రాజకీయ, సంక్షేమ రంగాల్లో ఏ కులానికైని సంబంధించిన వాటా ఆకులానికి దక్కాలంటే కచ్చితంగా కులగణన చేపట్టాలన్నారు. ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలో కులగణన కార్యక్రమం చేపట్టడం జరిగిందని,అదే విధంగా రాష్ట్రంలో కులగణన కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. భారత రాజ్యంగంలో 246 ఆధునీకరణ ప్రకారం ప్రతీ 10 సంవత్సరాలకు ఒకసారి కులగణన నిర్వహించాల్సి ఉందన్నారు. కులగణన బట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకానైనా రూపొందించి అమలు చేస్తారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం తక్షణం కులగణన చేపట్టాలని అన్నారు. కులగణన చేపడితే నియోజకవర్గంలో ఎన్ని బీసీ కులాలు ఉన్నాయనేది బహిర్గతం అవుతుందని అన్నారు. కావున ప్రభుత్వం తక్షణం కుల గణన చేపట్టాలని ఈ సందర్భంగా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు విస్మరించొద్దు:నూతన ఎంపిడిఓ గోపి వెల్లడి



కోట ఫిబ్రవరి24(శ్రీచక్ర):మండలంలోనిపంచాయితీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయడం కాకుండా పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు విస్మరించొద్దని నూతన ఎంపీడీవో గోపి అన్నారు.ఈసందర్భంగాసోమవారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవోకార్యాలయంలోమండలంలోనిపంచాయతీ కార్యదర్శులతోసమీక్షాసమావేశాన్నినిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో నూతన ఎంపీడీవో గోపి మాట్లాడుతూ పంచా యితీల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిబంధనలను అనుసరించి పనులను చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల్లో ఏ ఒక్కరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం చేస్తున్న పలు రకాల సర్వేలను సమగ్రంగా పూర్తి చేయాలన్నారు.ప్రతి పంచాయతీల్లో పారిశుధ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్బి ఏకొల్లు.వేణు,తదితర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలుగు యువత అధ్యక్షులు చింతపల్లి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులకు మద్దతుగా ప్రచారం...!

**యువతతో హాసన్ బాధలో అర్జున్ విస్తృత ప్రచారం.**

**మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థికి వేసి గెలిపించాలి.**







రామచంద్రపురం, ఫిబ్రవరి 24(శ్రీచక్ర) ఉభయగోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మద్దత్తుగా రామచంద్రపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు చింతపల్లి అర్జున్ ఎన్నికల బ్యాలెట్ నమూనా పత్రాలతో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా అర్జున్ పలువురు యువతతో కలిసి రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో పట్టభద్రులను నేరుగాకలిసి బ్యాలెట్ నమూనాను అందజేసి ఓటర్లను తమ కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయానికి తోడ్పడాలని ఓటర్లను ఆయా చోట్ల కోరారు. అలాగే పట్టభద్రులు ప్రతీ ఒక్కరూ పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ కూటమి అభ్యర్థి విజయానికి సహకరించాలని ఆయన హాసన్ బాధ గ్రామంలో గత రెండు రోజులు గా ఉదయం నుండి రాత్రి వరకూ విస్తృతంగా ప్రచారాన్ని పలువురు యువతతో కార్యక్రమాన్ని చేపట్టారు.ఈకార్యక్రమంలో అర్జున్ తో పాటు వెల్లసావారం కిరణ్, చోడిశెట్టి పాండురంగారావు, తిరగాటి శ్రీకాంత్ ,నున్న వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోలకు అదనపు పనిభారంపై ఆర్డిఓ అఖిలకు వినతి పత్రం

**ఇతర శాఖల్లో పని కల్పించకుండా చేయాలి**





రామచంద్రపురం, ఫిబ్రవరి 24 ( శ్రీచక్ర) రామచంద్రపురం మండల పరిధిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు సర్వే టాస్క్ లయందు నిమగ్నమై ఉన్నారని తమకు ఇతర శాఖల్లో పని కల్పించకుండా ఉండాలని ఇప్పటికే పని భారంతో ఉన్న తమకు మరింత పని ఒత్తిడి ఏర్పడి సతమమౌతున్నామని పనిబారాన్ని తగ్గించాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు తమ సాదక బాధలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వీఆర్వోలు సచివాలయ వ్యవస్థలో అంతర్భాగము కాబట్టి ఎం ఎస్ ఎం ఈ వంటి సర్వేలలో ఎవరికీ మినహాయింపు లేకుండా సర్వేలలో తాము పాల్గొంటున్నామని పని భారము పెరిగి వీఆర్వోలు తీవ్ర ఒత్తిడికి గురౌతుతున్న నేపథ్యం లో తమకు కేటాయించిన టాస్క్ లలో సచివాలయాలలో ఉన్నటువంటి మిగిలిన సచివాలయ ఉద్యోగులను డిడివో సెక్రెటరీలతో సహా ఎవరికీ మినహాయింపు లేకుండా మా యొక్క సర్వే టాస్క్ లను కూడా కేటాయించాలని కోరారు . ఆవిధముగా మండలంలో జరుగుతున్న ,జరగబోవు సర్వేలలో మండల ప్రగతికి రామచంద్రపురం మండల పరిధిలో పనిచేస్తున్నగ్రామ రెవెన్యూ అధికారులులు అందరూ కృషి చేస్తారని పేర్కొన్నారు . లైన్ డిపార్ట్ మెంట్ నుండి వచ్చే ఆదేశాలు జిఎస్ డబ్ల్యూ ఎస్ ,,డిపార్ట్మెంట్ నుండి వచ్చే ఆదేశములకు పొంతన లేకుండా ఏక కాలంలో ఒకే సారి వీఆర్వోలకు రెండు డిపార్ట్మెంట్ ల నుండి వచ్చే ఆదేశములను అమలు పరచాలంటే పలు ఇబ్బందులకు గురియగుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కోనసీమ జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షులు ఏలేశ్వరావు , డివిజన్ ప్రెసిడెంట్ స్వామి నాయుడు ,రెవిన్యూ సర్వీసెస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి .శ్రీనివాసరావు ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చిన్న , రామచంద్రపురం మండల అధ్యక్షులు పి .విష్ణుమూర్తి , నరేష్ కుమార్ ,సత్యవతి ప్రతిమ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు అలాగే డివిజన్లోని ఐదు మండలాల ప్రెసిడెంట్ సెక్రటరీలు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రానున్న మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో అన్ని దేవాలయాలు వద్ద పటిష్టమైన బందోబస్తు.-- జిల్లా ఎడిషన్ ఎస్పీ (అడ్మిన్ )వి. భీమారావు

**గునుపూడి శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు**








భీమవరం ఫిబ్రవరి 24( శ్రీ చక్ర) సోమవారం నాడు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు గునుపూడి గ్రామంలో గల శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవాలయాన్ని, దేవాలయ ధర్మాదాయ శాఖ ఆర్ జె సి సుబ్బారావు తో కలిసి సందర్శించి, భద్రతాపరమైన ఏర్పాట్లపై సమీక్షించారు.గునుపూడి శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవాలయం పంచారామ క్షేత్రాలలో విశిష్టమైనది కావున మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి అనుగుణంగా పగడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా అదనపు ఎస్పీ తెలియజేశారు.ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి సందర్భంగా చేయవలసిన బందోబస్తు ఏర్పాట్లు, గుడి వద్ద ఏర్పాటు చేయవలసిన భారీ కేడింగ్ మరియు గుడి చుట్టూ ఫెన్సింగ్, ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల నిలుపు ప్రదేశాలు మొదలగు వివిధ అంశాల గురించి పోలీస్ అధికారులు మరియు ఆలయ కమిటీ వారితో చర్చించి, సామాన్య భక్తులకు, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా, ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ ) వి.భీమారావు తో పాటు భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు , జిల్లా అసిస్టెంట్ కమిషనర్ఈ వి సుబ్బారావు, దేవాలయాల తనిఖీదారు వి. వెంకటేశ్వరరావు, దేవాలయ ఈవో రామకృష్ణంరాజు, ఈవో తోట శ్రీనివాసరావు, దేవాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పుంజుకుంట్టున్న బిజెపి పార్టీ

**బిజెపి జిల్లా కొత్త అధ్యక్షులు ఆధ్వర్యంలో పలువ్వురు వైసీపీ నేతలు కమలం గూటిలోకి**



నంద్యాల , ఫిబ్రవరి 24( శ్రీచక్ర) – నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ పుంజుకు ంట్టున్నదని పలువురు రాజకీయ ప్రముఖులు విశ్లేష కులు భావిస్తున్నారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు పగ్గాలు చేపట్టినప్పటి నుంచి కమలం గూటికి వైసీపీ నేతలు క్యూ కట్టారని రాజకీయ నాయకులు పేర్కొన్నారు . బేతంచెర్ల లో మరియు బనగానపల్లె లో భారిగా చేరికలు జరిగాయని, అలాగే ఆదివారం గోస్పాడు మండల యాలూరు గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు సమక్షంలో చేరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయానికి జీవనాధారం కావడంతో బిజెపి ప్రభుత్వం నిధులు వరదలా వస్తున్న నేపథ్యం. మరియు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్లు అందించడం నిధులు ఇచ్చి ఆదుకోవడం .ఉద్యోగ భద్రత ఇస్తూ కొత్తవారికి ఉద్యోగ కల్పనకు బిజెపి పార్టీ సహాయ సహకారాలు అందించడం వల్ల .పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,జాతీయ రహదారులు,విమానాశ్రయాలు,ఓడరేవులు రావడానికి బిజెపి ప్రభుత్వం ముఖ్య కారణం రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అదానీ ఫౌండేషన్ మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన కలెక్టరేట్‌లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, ఫిబ్రవరి 24 నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం ఉదయం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ వారు ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ప్రతి సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న వందలాదిమంది ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మెగా ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రజలు, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రి వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా మంచి ఉద్దేశ్యంతో ప్రజల కోసం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన అదానీ ఫౌండేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ నాయకత్వంలో, నెల్లూరు జిల్లాలో ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందించేందుకు తీసుకున్న చర్యలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కార్పొరేట్ వ్యవహారాల అధిపతి కె.ఎం. రామ్, హెచ్ ఆర్ అడ్మిన్ అధిపతి అనురాగ్ ద్వివేది, భద్రత పర్యావరణ విభాగఅధిపతికౌశల్ సింగ్,డాక్టర్సుహర్షన్ రెడ్డి,రవీంద్ర టి.,అరుణ్‌టి షేక్ షాహుల్ హమీద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# పలువురుకి ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు...!

## నియామక పత్రాలు అందించిన మంత్రి తండ్రి సత్యం



రామచంద్రపురం, ఫిబ్రవరి 24 ( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 28 మంది నిరుద్యోగులకు సోమవారం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జైష్ణ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధుల సమక్షంలో నియామక పత్రాలు అందించారు. వి ఎస్ ఎం కళాశాలలో ఈనెల 13న ప్రముఖ ఐటీ కంపెనీలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఐటీ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన 28 మందిని తొలి ప్రాధాన్యతలో ఎంపిక చేసినట్టు సత్యం ,జైష్ణ మేనేజింగ్ డైరెక్టర్ సుంకర ఉషారాణి , సీఈవో పుప్పల రామకృష్ణలు పేర్కొన్నారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. త్వరలో మరిన్ని కంపెనీల్లో నియామక పత్రాలు అందించనున్నట్టు సత్యం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకొని, ఉద్యోగ అవకాశాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులకు ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా క్రమాలు విస్తృతం చేస్తామని వెల్లడించారు.

# మా పిల్లలు ను ఆ స్కూల్ కి పంపలేము లేదంటే మాతోపాటే పనులకు తీసుకెళ్తాం...

## గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన







కోట ఫిబ్రవరి 24 (శ్రీచక్ర) :ఉత్తమనెల్లూరు గ్రామంలో ఉన్న పాఠశాలలోనే తమ పిల్లలు చదువుకుంటారని,3,4,5 తరగతుల కోసంగా మరొక స్కూల్ కు పంపమని ఉత్తమనెల్లూరు గ్రామ ఎస్ ఎమ్ సి సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని ఉత్తమనెల్లూరు గ్రామానికి చెందిన ఎమ్ పి పి ఎస్ లో చదువుచున్న విద్యార్థులకు 1 నుండి 5 వ తరగతి వరకు అవకాశం ఉన్నప్పటికి,ప్రస్తుతం 3,4,5 తరగతులకు గమళ్లపాలెంలోని ఎమ్ పి యు పి స్కూల్ కు పంపించాలని, పాఠశాలను ఎమ్ పి ఎస్ గా, హై స్కూల్ గా మారుస్తున్నారని తెలిసిందని తల్లిదండ్రులు తెలిపారు.మా పిల్లలును మా గ్రామంలో ఉన్న పాఠశాలలోనే 5 వ తరగతి వరకు చదివించుకుంటామని,అదేవిధంగా మా ఊరికి ఆ పాఠశాల చాలా దూరంగా ఉన్న కారణంగా మా పిల్లలును ఆ స్కూల్ కు పంపలేమని విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నారు.వాహనాలు రద్దీ ఎక్కువుగా (ఇసుక లారీలు) ఉన్నందున ఆ ట్రాఫిక్ దాటుకుని మా బిడ్డలను మా గ్రామంలోని పాఠశాలకు మాత్రమే పంపగలమని వారు తెలిపారు. అంతేకాకుండా ఉత్తమనెల్లూరు ఎమ్ పి పి ఎస్ లో ఎక్కువమంది ఎస్టీ(యానాది)కులానికి చెందిన పిల్లలు ఉన్నారన్నారు.మా బ్రతుకుదెరువుకోసం తెల్లవారుజామునే పనులకు వెళ్లి పొద్దుపోయిన తర్వాత ఇళ్లకు వస్తున్నామని,అందువలన పిల్లలును సమయానికి సిద్ధం చేసి దూరంగా ఉన్న పాఠశాలకు పంపించ లేమని, ప్రస్తుతం సొసైటీ లో జరుగుచున్న రకరకాల సంఘటనలుకు బయపడుతున్నామని,కావునా మా గ్రామంలో ఉన్న ఎమ్ పి పి ఎస్ లోనే 1,2,3,4,5 తరగతులు వరకు పిల్లలును చదుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఉత్తమనెల్లూరు ఎస్ ఎమ్ సి సభ్యులు, తల్లిదండ్రులు,గ్రామస్తులు తహసీల్దార్ కే. జే జే రావు,ఎమ్ ఈ ఓ దారా. మస్తానయ్య,ఎంపిడిఓ గోపి లకు వినతిపత్రంను అందజేశారు.అనంతరం పరిశీలించి న్యాయం చేస్తామని వారికీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎమ్ సి సభ్యులు పద్మ,సురేఖ, అనిత,ప్రకాష్,తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గాల వారీగా అభివృద్ధికి సమగ్ర "నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక"ను రూపొందించి అందించాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం ఫిబ్రవరి 24( శ్రీ చక్ర )సోమవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక" రూపకల్పనకు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అధికారులకు వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నియోజకవర్గం వారీగా దార్శనిక ప్రణాళిక రూపకల్పనలో నియోజకవర్గ జనాభా, భౌగోళిక, ఆర్థిక, మౌలిక సదుపాయాలు యొక్క సమగ్ర అవగాహనతో ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రధాన సహజ వనరులు అయిన నది, పర్యాటక ప్రదేశాలు, వ్యవసాయ మండలాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రముఖ ప్రదేశాలు మొదలైనవి పరిగణలోనికి తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రొఫైల్ ను ప్రస్తావిస్తూ నియోజకవర్గం యొక్క స్థానం, ప్రాంతం, భూభాగం, సహజ వనరులపై వివరాలు వంటి సంక్షిప్త సమాచారాన్ని చేర్చాలని తెలిపారు. ప్రస్తుత జనాభా గణాంకాలు, అక్షరాస్యత రేటు, శ్రామిక శక్తిలో స్త్రీ, పురుషులు భాగస్వామ్యం పొందుపరచాలన్నారు. ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ, విద్య, గృహ సౌకర్యాల స్థితి, రవాణా, నీటి సరఫరా, విద్యుత్, ప్రజా సౌకర్యాలను చేర్చడంతో పాటు ప్రత్యేకమైన పర్యావరణ, సాంస్కృతిక అంశాలను హైలైట్ చేసి చూపాలన్నారు. నియోజకవర్గం యొక్క అభివృద్ధికి దార్శనిక ప్రణాళిక, అమలు రోడ్మ్యాప్ ను కూడా తెలియజేయాలన్నారు. ప్రతి రంగానికి స్వర్ణ ఆంధ్ర యొక్క పది సూత్రాలు లక్ష్యాలు, సూచనలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని ఏదైనా ప్రాజెక్ట్ రాష్ట్ర బడ్జెట్ కింద కేటాయింపు జరగని పక్షంలో ఆ ప్రాజెక్ట్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడ్లో ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టంగా పేర్కొనాలన్నారు. ప్రతి రంగంలో కొనసాగుతున్న అప్గ్రేడేషన్, కొత్త ప్రాజెక్టుల వివరాలను నిర్ణీత పట్టికలో పట్టికలో పేర్కొనవలసి ఉంటుందన్నారు. అన్ని కుటుంబాలకు ప్రాథమిక సౌకర్యాలను అందించడం, ప్రధాన ప్రాధాన్యత, సేవా రంగ అభివృద్ధి ప్రణాళికలను తదనుగుణంగా బలోపేతం చేసేలా అన్ని రంగాలలో సరాసరి 15 శాతం వృద్ధి రేటును సాధించడానికి దోహదపడే ప్రాజెక్టులను రూపొందించాలన్నారు. స్థిరమైన వృద్ధి, ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు సమ్మిళిత అభివృద్ధిని నడిపించడానికి విజన్ ప్లాన్ 2024-2029ని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయం, పరిశ్రమ, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా, ప్రభుత్వం సంతోషకరమైన, ఆరోగ్యకరమైన, సంపన్నమైన, స్థిరమైన సమాజాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ రూపకల్పనలో ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరు స్థానిక శాసనసభ్యుల సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని విజన్ ప్రణాళిక రూపకల్పనలో పాలుపంచుకోవాలన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో గ్రామ వార్డు సచివాలయాల నుండి ఐదుగురు అధికారులు, ఏపీఎస్డిపిఎస్ నుండి ఒక యువ నిపుణుడిని కలిగి ఉన్న ఆరుగురు సభ్యుల బృందం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్లను పూర్తి చేసి అందజేయాల్సి ఉంటుందన్నారు.పీపుల్ సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి, సంక్షేమ పథకాలకు పి-4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు .. జిల్లా కలెక్టర్ ప్రగతి పథంలో నడిపించి, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించే సర్వే అన్నారు. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ, ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి,డ్వామా పి డి డా: కె.సిహెచ్ చెప్పారు, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఆశ కిరణ్, డిఈఓ ఇ.నారాయణ, ఏపీసి పి.శ్యాంసుందర్, హౌసింగ్ పి డి వై. హరిహర నాథ్, డిపిఓ బి.అరుణశ్రీ, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏవి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ బి.భానునాయక్ బి.జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ్ బాబు, ఎల్డిఎం ఎ.నాగేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, జిల్లా పసుపు వద్దకు శాఖ అధికారిడా.కె. మురళీకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, జిల్లా బి సీ సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.పుష్ప రాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.నాగేశ్వరరావు, ఫిషరీస్ అధికారి ఆర్ వి ఎస్ వి ప్రసాద్, జిల్లా చేనేత అధికారి కె.అప్పారావు డా. ఎం.సూర్యనారాయణ, జిల్లా మైన్స్ అధికారి రవికాంత్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్, ఎ.అనంతలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు. -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం ఫిబ్రవరి 24( శ్రీచక్ర)ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆర్.బి.ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం" ప్రచారానికి సంబంధించిన గోడ పత్రాలను కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే దేశం దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు వారు సంపాదించిన, సమకూరిన ప్రతి ఒక్క రూపాయిని ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు మాత్రమే ఖర్చు చేసి, పొదుపు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృధా ఖర్చులు, ఆడంబరాలకు పోవడం వంటివి అదుపులో ఉంచుకోవాలన్నారు. వీటి కారణంగా అప్పుల పాలవడం, సహాయం చేసే వాళ్ళు ముందుకు సంఘంలో గుర్తింపుకు డబ్బు కూడా కారణంగా ఉంటుందన్నారు. మహిళలు పొదుపరులుగా ఉంటూ, పిల్లలకు కూడా పొదుపు ఆవశ్యకతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ ఖర్చు చేయవచ్చు, ఎక్కడ ఖర్చును అదుపు చేసుకోవాలి అనేది పూర్తి అవగాహన కలిగి ఉంటేనే ఆర్థికంగా బలపడగలరన్నారు. కరెంట్ బిల్లు, స్కూల్ ఫీజు, పాల బిల్లు, తదితర ఇంటి నెల వారి ఖర్చుల పట్టికను తయారు చేసుకోవడం ద్వారా ఎంతవరకు ఖర్చు పెట్టవచ్చు, ఎంత పొదుపు చేయవచ్చు అనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. గృహ అవసరాల కోసం తీసుకునే రుణాలను కూడా సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి రుణాలకు ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుందన్నారు. ఏదైనా అవసరానికి మించి అప్పు చేస్తే కొత్త ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రతి మహిళ బాధ్యతాయుతంగా పొదుపును ప్రారంభిస్తే భవిష్య మదుపుకు ఊతంగా ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 24 నుండి 28 వరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, మహిళలు పని ప్రదేశాలలో ఆర్థిక అక్షరాస్యతపై వివిధ పోటీలను నిర్వహించి ప్రథమ బహుమతికి రూ.1000/- లు, ద్వితీయ బహుమతికి రూ.700/- లు, తృతీయ బహుమతికి రూ.500/- లు అందుచేయడం జరుగుతుందని తెలిపారు. గోడ పత్రాలు ఆవిష్కరణలో డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద, పిడిడిఆర్డిఎ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పి డి డా. కె. సి హెచ్ అప్పారావు, జిల్లా టూరీజం శాఖ అధికారి కె.వెంకట అప్పారావు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, డీఈవో ఇ. నారాయణ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బేడ (బుడ్గ) జంగం పిల్లలు చదువుకునేందుకు మెరుగైన చర్యలు చేపట్టాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.






భీమవరం ఫిబ్రవరి 24( శ్రీ చక్ర )సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలెక్టరేట్లో కలిసిన వీరవాసరం మండలం పెర్కిపాలెం గ్రామానికి చెందిన బేడ (బుడ్గ) జంగం కుటుంబాల్లోని పిల్లలతో జిల్లా కలెక్టర్ ఉత్సాహంగా మాటామంతి కలిపి చదువుకోవడానికి ప్రోత్సహించారు. బేడ జంగం కుటుంబాలు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు ఆ కుటుంబాలకు చెందిన మహిళలు, పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించడం జరిగింది. కుల దృవీకరణ పత్రం లేని కారణంగా చదువుకోడానికి పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా చెడు అలవాట్లకు లోనవుతున్నారని ఆ కులంలోని విద్యార్థికుడు కుమారి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బేడ జంగం కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ అంశం ప్రభుత్వ పరిధిలో ఉందని, మీ విజ్ఞప్తిని ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది అన్నారు. ఈ లోపుగా పిల్లలందరిని బడికి పంపాలని, అర్హతను బట్టి కొంతమందిని వసతి గృహాల్లో, ఆరు సంవత్సరాల వయసు లోపు కలిగిన పిల్లలను బాల సదన్ లో చేర్పించడానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాకు కొత్తగా బాల సదన్ కేటాయించడం జరిగిందని, పిల్లలకు రక్షణగా ఉండాలంటే ప్రభుత్వ వసతి గృహాల్లో మాత్రమే చేర్పించాలని కలెక్టర్ ను కలవడానికి వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు. పిల్లలను పేరుపేరునా వారి పేర్లను అడిగి ముద్దు చేస్తూ చదువుకుంటారా అని వారిని ప్రశ్నించడం జరిగింది. పిల్లలందరూ చదువుకుంటామని బదులిచ్చారు. వీరే కాకుండా జిల్లాలో ఎస్టీ కులాలకు చెందిన కుటుంబంలోని పిల్లలను తక్షణమే గుర్తించి వారు చదువుకుంటున్నారా, పనులకు వెళ్తున్నారా అనే అంశాలపై నివేదికను వెంటనే అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు కల్పిస్తామని, పిల్లలను చదువు మాన్పించవద్దు తల్లిదండ్రులకు సూచించారు. బడికి వెళ్లడం మానవద్దని, చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లలకు హితవు పలికారు. మహిళలతో మాట్లాడుతూ మీరు డ్వాక్రా గ్రూపులలో ఉన్నారా, ప్రభుత్వం నుండి రుణాలు పొందుతున్నారా అని ప్రశ్నించారు. డ్వాక్రా గ్రూపులో ఉన్నామని, డ్వాక్రా రుణాలను మాత్రమే పొందుతున్నామని, కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన లబ్ధిని అందుకోలేపోతున్నామని విన్నవించారు. మీ అభివృద్ధికి ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను వర్తింపచేసేలా చూస్తానని, మీ పిల్లలను బడి మాన్పించవద్దని, కచ్చితంగా బడికి పంపాలని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డీఈవో ఇ.నారాయణ, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, బేడ జంగం హక్కుల పోరాట సమితి సభ్యులు కుమారి శ్రీనివాస్, కుమారి సత్యనారాయణ, కుమారి శ్రీను, నీలపనేని సైదేశ్వర రావు, యేసు, మహిళలు, పిల్లలు, తదితరులు ఉన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## భారత్‌పై ఓటమితో పాకిస్తాన్ జట్టుపై మాజీల విమర్శలు.. విరాట్ కోహ్లీని ప్రశంసించిన షోయబ్ అక్తర్..





ఐసీసీ టోర్నీలో పాకిస్తాన్‌పై తమకు ఎదురే లేదని టీమిండియా మరోసారి నిరూపించింది. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం దుబాయిలో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంలో టీమిండియా సెమీస్ బెర్తును దాదాపు ఖరారు చేసుకోగా.. డిపెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టు దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ పరాజయం పాలవడంతో అటు అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు సైతం సొంత జట్టుపై తీవ్ర విమర్శలకు దిగారు. ఇటీవల కొంతకాలంగా తమ జట్టు భారత్‌పై విజయం సాధించాలని.. చాంపియన్స్ ట్రోఫీని నిలబెట్టుకోవాలని అభిమానులు ఆకాంక్షించారు. అయితే, ఈ చాంపియన్స్ ట్రోఫీలో పాక్ జట్టు భారత్‌పై ఓడిపోవడంతో పాటు చాంపియన్స్ ట్రోఫీలో ఆశలు ఆవిరయ్యాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు వసీం అక్రమం, షోయబ్ అక్తర్, మహమ్మద్ హాఫీజ్, షోయబ్ మాలిక్, మహ్మద్ అమిర్, అహ్మద్ షాజాద్ పలువురు మాజీలు పాకిస్తాన్ జట్టు ఆటతీరుపై విమర్శలు గుప్పించారు. అలాగే, పలువురు ప్రశ్నలు లేవనెత్తారు. పాక్ బోర్డు చెత్త జట్టును ఎంపిక చేసిందని.. దానికి పరిణామాలను అనుభవించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. భారత్‌పై పాక్ ఓటమి తర్వాత ఇన్‌స్టా వేదికగా అక్తర్ ఓ వీడియోను షేర్ చేశాడు. పాక్ ఓటమిపై తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. తాను ఓటమిపై విచారం, నిరాశ చెందడం లేదన్నాడు. జట్టులో కనీసం ఐదుగురు స్పెషలిస్ట్ బౌలర్లు లేరని.. అదే తనకు బాధగా ఉందని తెలిపాడు. ఆటగాళ్లకు ఏం చేయాలో తెలియదని.. వారికి ఎలాంటి నైపుణ్యం లేదంటూ విమర్శించారు. వారంతా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోవాలని.. ఈ మ్యాచ్‌లో ఏం జరుగుతుందో తనకు ముందే తెలుసునని పేర్కొన్నాడు. ప్రస్తుత పాక్‌లోని ఆటగాళ్లకు ఏం చెప్పాలో తెలియడం లేదన్నారు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీని అక్తర్ ప్రశంసించాడు. తాను కోహ్లీ ఫామ్‌లో లేకపోతే పాక్‌తో మ్యాచ్ అని చెబితే పూర్తిగా సన్నద్ధమవుతాడని చెప్పానని.. ఈ మ్యాచ్‌లో తాను చెప్పినట్లే చేశాడన్నాడు. వన్డేల్లో విరాట్ రన్ చేజ్ మాస్టర్ అని.. అద్భుతమైన క్రికెటర్ అంటూ ప్రశంసించాడు. శత శతకాలను సాధిస్తాడో లేదో తెలియదని.. అతనో గొప్ప బ్యాట్స్‌మెన్ అని.. విరాట్ అంటే తనకు చాలా ఇష్టమని తెలిపాడు. వన్డేల్లో 14వేల పరుగులు పూర్తి చేశాడని.. శత శతకాలు చేయాలని కోరుకుంటున్నానన్నాడు. ఆధునిక క్రికెటర్ రారాజు అని.. అతని ఆటను ఆడనివ్వాలని విజ్ఞప్తి చేశాడు. భారత్‌పై ఓటమి తర్వాత పాక్ మాజీ కెప్టెన్, లెజెండరీ బౌలర్ వసీం అక్రమ్ నిరాశను వ్యక్తం చేశారు. అభిమానులు జట్టు ఆటను చూసి సహించేందుకు సిద్ధంగా లేరన్నారు. మనం కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటి వరకు చేసింది చాలు అని పేర్కొన్నారు. వైట్‌బాల్ క్రికెట్‌లో సంవత్సరాలుగా ఒకే ఆటగాళ్లతో మనం ఓడిపోతున్నామని.. ఇప్పుడు ధైర్యంగా అడుగులు వేస్తూ.. నిర్భయంగా క్రికెట్ ఆడే యువకులను తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. భారీ మార్పులు చేయాలనుకుంటే.. కొత్త ఆటగాళ్లకు కొంత సమయం, మద్దతు ఇవ్వాలని.. 2026 టీ20 వరల్డ్ కప్‌కి ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించాలని సూచించారు. ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చి వారిని స్టార్లుగా మార్చారని.. తాము జట్టుగా సరిగా లేదని చెబుతున్నామన్నారు. పాకిస్తాన్ బౌలర్లు గత ఐదు మ్యాచుల్లో 60 సగటుతో 24 వికెట్లు తీశారన్నారు. ఈ సంవత్సరం వన్డే క్రికెట్‌లో ఓడిపోయిన ఒమన్, యూఎస్ఏతో సహా 14 జట్లలో పాకిస్తాన్ బౌలింగ్ గణాంకాలు చెత్తగా ఉన్నాయన్నారు. పీసీబీ చైర్మన్ స్వదేశానికి వెళ్లి కెప్టెన్, కోచ్, సెలక్షన్ కమిటీని ఎలాంటి జట్టును ఎంపిక చేశారో అడగాలని సూచించారు. వసీం అక్రమ్ పాకిస్తాన్ కెప్టెన్ రిజ్వాన్‌పై మండిపడ్డాడు. కెప్టెన్ ఓడకు నాయకుడని.. రిజ్వాన్‌కు ఏ మ్యాచ్ విన్నింగ్ ఆటగాడు అవసరమో తెలియకపోతే జట్టు ఎలా విజయం సాధిస్తుంది? అంటూ ప్రశ్నించారు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో అభిమానులు ముందుగానే స్టేడియం నుంచి వెళ్లిపోవడం తాను ఎప్పుడూ చూడని విషయమని.. ఇది దురదృష్టకరమన్నారు. అలాగే పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఆమిర్, షాజాద్, రషీద్ లతీఫ్ సైతం రిజ్వాన్‌ను కెప్టెన్‌గా నియమించడంపై ప్రశ్నలు లేవనెత్తారు. జట్టులో వర్గ విభేదాలు ఉన్నాయని పలువురు ఆరోపించారు. జట్టులో గ్రూప్స్ ఉన్నాయని.. ఎవరు కెప్టెన్ అవుతారో వారు తమలో తాము నిర్ణయించుకుంటారని.. ప్రతిభావంతులైన ఆటగాడు కనిపిస్తే.. వారిని వెంటనే తొలగించే ప్రయత్నం చేస్తారని మండిపడ్డారు. మాజీ ఆటగాడు షోయబ్ మాలిక్ మాట్లాడుతూ.. పాకిస్తాన్‌లో ప్రతిభకు లోటు లేదని.. కానీ, వారికి సరైన మార్గం చూపేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. పాకిస్తాన్ జట్టులో ప్రణాళిక లేదన్నారు. భారత్ జట్టు లక్ష్యాన్ని ఛేదించే సమయంలో రెండు వికెట్ల నష్టానికి వంద పరుగులు పూర్తి చేసినప్పుడు.. పాకిస్తాన్ ఓడిపోతుందని తనకు ఓ స్నేహితుడి నుంచి మెస్సేజ్ వచ్చిందని సనా మీర్ పేర్కొన్నారు. అయితే, జట్టును ఎంపిక చేసే సమయానికే మనం ఇప్పటికే ఓడిపోయామని తానను జవాబు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసే సమయంలోనే మనం టోర్నీని సగం కోల్పోయమని.. ఈ 15 మంది ఆటగాళ్లకు ఎంఎస్ ధోనీ, యూనిస్ ఖాన్‌ను కెప్టెన్‌గా చేసినా వారు కూడా ఏం చేయలేరన్నారు. మాజీ కెప్టెన్ ఇంజమామ్ సైతం స్పందించారు. పాక్ జట్టు ప్రదర్శనపై తాను బోర్డుతో మాట్లాడుతానని చెప్పారు. సెలెక్టర్లను ప్రశ్నించాలని.. కానీ, వారు బోర్డుతో మాట్లాడాల్సిన జట్టును ఎంచుకున్నారన్నారు.

## ఓటమి బాటలో జట్టు.. జెర్సీ మార్చేసిన పాక్ అభిమాని

హైదరాబాద్: అసలే చాంపియన్స్ ట్రోఫీ. అందులోనూ చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు. తమ జట్టే గెలవాలని రెండు దేశాల అభిమానుల ఆరాటం. మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఆగటగాళ్లను ఉత్తేజపరుస్తూ మద్దతుగా నిలుస్తుంటారు. తమ జట్టు గెలుస్తుంటే చూసి ఉప్పొంగిపోతుంటారు. అయితే వారి టీమ్ ఓడిపోవడానికి కొందరు తట్టుకోలేకపోతుంటారు. కానీ, ఓ అభిమాని మాత్రం తన జట్టు ఓడిబాటలో ఉండటంతో ప్లేట్ ఫిరాయించాడు. గెలుపుబాటలో పయనిస్తున్న టీమ్ జెర్సీ వేసుకుని తానూ ఆనందంలో మునిగిపోయాడు. దుబాయ్ వేదికగా ఇండియా లబ పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఈ ఘటన చోచేసుకున్నది. ఈ దృష్యాన్ని తమ కెమెరాల్లో బంధించిన తోటి ప్రేక్షకులు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఇది సామాజిక మాధ్యమాల్లో తెగ షేర్ అవుతున్నది. పాక్ అభిమాని చేసిన పని నెట్టింట నవ్వులు పూయిస్తున్నది. చాంపియన్స్ టోఫ్రీలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా ఘన విజయం సాధించింది. ఐసీసీ టోర్నీలలో పాక్‌ను చిత్తుచేసే అలవాటును కొనసాగిస్తూ దాయాదుల పోరులో మరోసారి భారత్‌దే పైచేయి సాధించింది. టోర్నీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీతో రిజ్వాన్ సేనకు ఘోర పరాభవం తప్పలేదు. ఆల్‌రౌండ్ షోతో పాక్‌ను 6 వికెట్ల తేడాతో మట్టికరిపించిన టీమ్ఇండియా.. సెమీస్ బెర్తును ఖాయం చేసుకోగా వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడి ఆతిథ్య పాక్.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటేనే రెచ్చిపోయే ఆడే రన్‌మిషీన్, ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ (111 బంతుల్లో 100 నాటౌట్, 7 ఫోర్లు) అజేయ శతకంతో చెలరేగి మరో మరుపురాని ఇన్నింగ్స్ ఆడటంతో పాక్ నిర్దేశించిన 242 పరుగుల లక్ష్యాన్ని భారత్ 42.3 ఓవర్లలోనే పూర్తిచేసిన విషయం తెలిసిందే. కాగా, మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చిన ఓ పాక్ అభిమాని.. తమ జట్టు ఓటమి అంచున ఉండటంతో అప్పటివరకు తాను వేసుకున్న పాకిస్థాన్‌ను టీషర్ట్‌ను పైనుంచి టీమ్ఇండియా జెర్సీని వేసుకున్నాడు. అక్కడే ఉన్నవారు దీనిని చూసి నవ్వుకున్నారు. తమ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో షేర్‌చేశారు. మరో పాక్ అభిమాని అయితే విరాట్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పాకిస్థాన్ జెర్సీపై విరాట్ అని రాసుకున్నాడు.



## విరాట్ కోహ్లీ ఓ కోహినూర్ డైమండ్.. ప్రశంసలతో ముంచెత్తిన మాజీ క్రికెటర్ నవజ్యోత్ సిద్ధు




విరాట్ కోహ్లీ మరో రెండు మూడేళ్లు క్రికెట్ ఆడతాడని మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధు పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఫామ్ లేమితో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ.. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అజేయ సెంచరీ సాధించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. వన్డే కెరియర్‌లో 51వ సెంచరీ పూర్తి చేశాడు. ఇక భారత్ జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఆరు వికెట్ల తేడాతో చాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్ బెర్తును కన్ఫర్మ్ చేసుకుంది. ఈ సందర్భంగా టీమిండియా మాజీ ఆటగాడు ననవజ్యోత్ సిద్ధు స్పందించారు. విరాట్ ఆటపై మక్కువ కలిగిన ఆటగాడని.. పాక్‌పై సెంచరీ చేసిన విధానాన్ని చూస్తే.. రాబోయే రెండు మూడేళ్లు ఆడతాడని అంచనా వేశారు. మరో పది, పదిహేను సెంచరీలు సాధిస్తాడని తాను పూర్తిగా నమ్మకంతో చెబుతున్నానని తెలిపాడు. ఎవరైనా కష్ట సమయాలను ఎదుర్కొంటారని.. గత ఆరు నెలల్లో విరాట్ విషయంలో చాలా జరిగిందన్నారు. పాకిస్తాన్‌పై విరాట్ చేసిన సెంచరీ గుర్తుండి పోతుందన్నారు. విరాట్ కోహ్లీ లాంటి క్రికెటర్లు తరానికి ఒకసారి పుడతారని.. అతను కోహినూర్ లాంటివాడని పేర్కొన్నారు. అతన్ని ఆటగాడిగా అంచనా వేసేటప్పుడు అతని ట్రేడ్‌మార్క్ ఏంటో తెలుసుకోవడం ముఖ్యమని.. తాను సచిన్ టెండూల్కర్ చూసిన సమయంలో ఎప్పుడూ బ్యాక్‌ఫుట్ పంచ్ ఇచ్చేవాడని.. గవాస్కర్‌ని పరిశీలిస్తే స్ట్రెయిట్ డ్రైవర్.. విరాట్‌ని పరిశీలిస్తే కవర్ డ్రైవ్ చేస్తాడని.. బంతిని తలపైకి తీసుకుని అందంగా కవర్ డ్రైవ్‌గా మలిచినప్పుడు తిరిగి ఫామ్‌లోకి వచ్చిందని తెలుస్తుందని పేర్కొన్నారు. విరాట్ కోహ్లీ చేసిన పనికి.. రోహిత్ ముఖంలో చిరునవ్వు రూపంలో చూశానన్నారు. ఇది ఒక జట్టు ఆట.. తోటి ప్లేయర్ జట్టు జభ్యుడి ప్రదర్శన చూసి గర్వపడినప్పుడు.. మంచి సంకేతమని.. అంతా ఒకే కుటుంబంగా ఆడుతున్నారని.. సహచరుడిని చూసి గర్వపడుతున్నారని అర్థమని తెలిపాడు. ఒకరి ఆనందంలో భాగం కావడం, అది స్నేహానికి సంకేతమని సిద్ధు పేర్కొన్నారు.

## అక్షర్ మెడలో మెడల్ వేసిన శిఖర్.




దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌పై ఇండియా ఇరగదీసింది. ఆ విక్టరీలో విరాట్ కోహ్లీ సెంచరీ ప్రత్యేకమైంది. ఇక టీమిండియా గెలుపులో అక్షర్ పటేల్ కూడా కీలక పాత్ర పోషించాడు. అద్భుతమైన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో అతనికి ఫీల్డర్ మెడల్ అందజేశారు. మాజీ క్రికెటర్ , మిస్టర్ ఐసీసీగా అవార్డు గెలుచుకున్న శిఖర్ ధావన్ డ్రెస్సింగ్ రూమ్‌కు వచ్చి.. బెస్ట్ ఫీల్డర్ మెడల్‌ను అక్షర్ పటేల్‌కు అందజేశాడు. అక్షర్ పటేల్ ఆ మ్యాచ్‌లో డైరెక్ట్ త్రోతో ఓ రనౌట్ చేశాడు. ఓ క్యాచ్ కూడా అందుకున్నాడు. ప్లేయర్స్ డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగిన ప్రజెంటేషన్ సెర్మనీకి చెందిన వీడియోను బీసీసీఐ అప్‌లోడ్ చేసింది.

## 7 కోట్ల ఖరీదైన వాచ్ ధరించి.. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడిన హార్దిక్ పాండ్యా

దుబాయ్: హార్దిక్ పాండ్యా ఓ స్టయిలిష్ ప్లేయర్. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కీలకమైన బాబర్ వికెట్‌ను తీశాడు. అతనికి వాచీలంటే తెగ మోజు. ఆ టేస్టే ఏంటో పాక్‌తో మ్యాచ్‌లో ప్రదర్శించాడతను. సుమారు 7 కోట్లు ఖరీదు చేసే వాచ్‌ను పెట్టుకుని అతను మ్యాచ్ ఆడాడు. ఇక సోషల్ మీడియాలో అతని స్టయిల్స్ గురించి యూజర్స్ తెగ కామెంట్ చేస్తున్నారు. వాస్తవానికి పాక్‌తో మ్యాచ్‌లో 8 ఓవర్లు వేసిన పాండ్యా కేవలం 31 రన్స్ మాత్రమే ఇచ్చాడు. కీలకమైన దశలో రెండు వికెట్లు తీసుకున్నాడు. లగ్జరీ బ్రాండ్లను ఇష్టపడే హార్దిక్.. రిచర్డ్ మిలీ ఆర్ఎం 27-02 చేతి వాచీని ధరించాడు. అమెరికా మార్కెట్‌లో దాని విలువ 8 లక్షల డాలర్లు. రిచర్డ్ మిలీ వాచీని కోటీశ్వర్లు కూడా ధరించడం అరుదే. వాస్తవానికి ఈ వాచీని.. టెన్నిస్ దిగ్గజ ప్లేయర్ రఫేల్ నాదల్ కోసం డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. కార్బన్ టీపీటీ యునీబాడీ బేస్‌ప్లేట్ ఈ వాచీ ప్రత్యేకత. దీని వల్ల ఆ వాచీకి షాక్ రెసిస్టెన్స్, డ్యూరబులిటీ అధికంగా ఉంటాయి. హార్దిక్ పాండ్యా పెట్టుకున్న రిచర్డ్ మిలీ వాచీ లాంటి వాచ్‌లు ఇప్పటి వరకు కేవలం 50 మాత్రమే ఉత్పతి చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో హార్దిక్ కొత్త మైలురాయి అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్లు తీసుకున్నాడు. ఆ మ్యాచ్‌లో బాబర్ ఆజమ్, సౌద్ షకీల్ వికెట్లను పడగొట్టేశాడు. ఇద్దరూ మంచి టచ్‌లో ఉన్న సమయంలోనే వాళ్ల వికెట్లను తీశాడు. 30.76 సగటుతో 200 వికెట్లు తీసిన ఆల్‌రౌండర్ అయ్యాడు.



## అర్జీలను నిర్ధిష్ట గడువులోగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ ఆనంద్





శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, ఫిబ్రవరి 24ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారం లో అలసత్వానికి తావులేకుండా ,సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి రీ ఓపెన్ కాకుండా పరిష్క రించాలన్నారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రజాసమస్యల పరిష్కార వేదికకు మొత్తం 456 అర్జీలుప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 202, పోలీసు శాఖకు 51,మున్సిపల్‌శాఖకు సంబంధించి 33, సర్వే 31, పంచాయతీరాజ్ శాఖ 35 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించాలిజిల్లాలోని కోవూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో 2013 సంవత్సరం నుంచి 2022 ఏప్రిల్ వరకు ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ డేట్ వరకు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్, చనిపోయిన కార్మికులకు ఇవ్వాల్సిన అలవెన్నను చెల్లించాలని కార్మికులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన 6 షుగర్ ఫ్యాక్టరీల్లో బకాయిలు చెల్లించాలని కేవలం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే బకాయిలు ఇవ్వాల్సి ఉందని, తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని వారి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారుభవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునః ప్రారంభించాలిగత ఐదేళ్లుగా చట్టబద్ధమైన భవన కార్మిక సంక్షేమ నిధి క్లెయిములు పెండింగ్ లో ఉన్నాయని, నీతో భవన నిర్మాణ కార్మికులు అనారోగ్యము, అంగవైకల్యము, మరణములకు సంబంధించిన సంక్షేమ నిధి డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామని, నెల్లూరు జిల్లాలో ఐదు కోట్ల మేర క్లెయిములు చెల్లించాల్సి వుందని, వెంటనే కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి తమవు ఆదుకోవాలని కార్మికులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఎస్ టి.వర్గీకరణ,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. పి.పెంచలయ్య వినతి పత్రం అంద జేశారు .పరమేశ్వరీ నగట్లోదేవస్తానం కు చెందిన కాళీ భూమిలో దోమలు వ్యాపించకుండా మెరక చేయించాలన్నారు.ఇవే కాకుండా రెవిన్యూ,సర్వే , బి. సి.సంక్షేమం,ఇరిగేషన్ ,విద్య,వైద్యానికి సంబంధించిన అనేక అర్జీలు ప్రజలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కేరళలో ముగిసిన అంతర రాష్ట్రీయ యువ సమ్మేళనం

### ఉత్సాహంతో పాల్గొన్న నెల్లూరు యువత

### నెల్లూరు యువతకు అవార్డులు ప్రదానం చేసిన కేరళ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్,జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్






శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు నగరం, ఫిబ్రవరి 24 నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు జాతీయ యువజన వాలంటీర్లు ఈ నెల 17 నుంచి 21 వరకు కేరళ రాష్ట్రంలో ఎర్నాకులం జిల్లా లో నిర్వహించిన అంతర రాష్ట్రీయ యువ సమ్మేళనంలో నెల్లూరు కి చెందిన బి.సతీష్ కుమార్, శరవణ , మురళీధర్, గోవింద, పెంచల సాయి అనే 5 మంది నేషనల్ యూత్ వాలంటీర్స్ పాల్గొన్నారు.. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, మై భారత్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యువత అందరూ కలిసి పర్యటించారు.. అక్కడ ఉన్న సంస్కృతి మరియు సంప్రదాయాలు గురించి ఎర్నాకులం జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్ అవగాహన కల్పించారు.. 6 రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమంలో యువతకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతకు అవార్డులు ప్రదానం చేశారు.. ముఖ్యంగా ఈ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్ ఆంధ్రప్రదేశ్ నుంచి 5 జిల్లా ల యువత 25 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ముందుగా ఎర్నాకులం జిల్లా పంచాయతీ రాజ్ ప్రెసిడెంట్ మనోజ్ మూతేదన్, కేరళ రాష్ట్ర హై కోర్టు జస్టిస్ పి ఎస్ గోపీనాథ్ (రిటైర్డ్) ప్రారంభించారు.దీనిలో భాగంగా నెల్లూరు నుంచి 5 మంది యువత పాల్గొని ప్రతిభ కనబరిచారు.. క్విజ్ పోటీలో ప్రథమ స్థానంలో బి.సతీష్ కుమార్ , రెండోవ స్తానంలో మురళీధర్ గెలుపొందారు.. అలానే షార్ట్ ఫిల్మ్ లో నెల్లూరు జిల్లా కి మొదటి స్థానం కైవసం చేసుకున్నారు.. వంటల పోటీలలో రెండోవ స్థానం కైవసం చేసుకున్నారు.. అవార్డులును కేరళ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ డాక్టర్ కే ఎస్ రాధాకృష్ణన్, జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్ పాల్గొని ప్రదానం చేశారు. మొదటి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, రెండోవ రోజు తొమ్మన్కోతు వాటర్ ఫాల్స్ ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహించారు..మూడోవ రోజుకు వివిధ పోటీలు నిర్వహించారు.. నాలుగోవ రోజు కోచి పోర్ట్, వాటర్ మెట్రో, హిల్ ప్యాలెస్ , లులు మాల్ వివిధ ప్రదేశాలు చూపించారు.. ఎర్నాకులం, నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర డైరెక్టర్ అనిల్ కుమార్ , జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్, ఏం.టి.ఎస్ ఆనంద్ నారాయణన్ నెల్లూరు జిల్లా యువతను అన్ని విధాలుగా ప్రోత్సహించారు.. నెల్లూరు కు వచ్చిన యువతను జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి నెల్లూరు జిల్లా కు మంచి గుర్తింపు తెచ్చినందుకు అభినందలు తెలిపారు..

## రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలకు అవగాహన కల్పించండి :కలెక్టర్ ఓ ఆనంద్






శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, ఫిబ్రవరి 24యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో స్వచ్చాంధ్ర గురించి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్చాంధ్ర కార్యక్రమం ప్రతి మూడో శనివారం ఒకరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. శాఖాపరంగా ప్రతిరోజూ అనేక మంది ప్రజల్ని కలుస్తుంటారని, అటువంటి సందర్భాల్లో స్వచ్చాంధ్ర గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి నెలా ఓ ప్రత్యేకమైన థీమ్ తో జరిగే స్వచ్చాంధ్ర కార్యక్రమాల పై అందరినీ జాగృతం చేయాలన్నారు.యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలను ప్రోత్సహించా లన్నారు. పునర్వినియోగపరచలేని వ్యర్థాలను వేరు చేసి, పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా సంపద ఉత్పత్తి జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యర్థాలను విభజించే ప్రక్రియపై అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు . ఇందుకోసం ఐటీసీ వారి సహకారంతో పాఠశాలల్లో డెమో ఇప్పిస్తే పిల్లల మనసుల్లో నిలిచిపోతుందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో జరిగే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖల్లో రీ సైక్లింగ్ తో చేసిన సెంట్రింగ్ మెటీరియల్ వాడే విధంగా కాంట్రాక్టర్లను ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ ఉత్పత్తుల వ్యర్థాలతో బీటీ రోడ్లను కనీసం 100 మీటర్లు వేసి, అక్కడ ప్రత్యేక డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన అన్ని శాఖలు కూడా తమ తమ విధుల్లో భాగంగా గ్రామ సభలు నిర్వహించినప్పుడు లేదా పొలంబడి కార్యక్రమాలు చేపట్టినప్పుడు స్వచ్ఛ ఆంధ్ర గురించి ప్రత్యేకంగా చర్చించి ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకు పోయేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ వినూత్నంగా ఆలోచించి వ్యర్థాల పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రణాళి కలు రచించి, సంబంధిత నివేదికను ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ డిపివో శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 2వ తేదీ ఆదివారము ఆవోపా ఆధ్వర్యంలో సరస్వతీ,వాసవీ పూజ, ఎగ్జామ్ కిట్స్ పంపిణీ..



ఫిబ్రవరి 24 ఎమ్మి గనూరు..తేదీ: 2-3- 2025, ఆదివారం ఉదయం 7-30 గంటలకు.వేదిక: శ్రీ వాసవీ కృకాపరమేశ్వరి దేవాలయం.మానవ ప్రయత్నానికి దైవ సహాయం అవసరం అనే నానుడికి అనుగుణంగా మన పిల్లల అభివృద్ధి కోసం సరస్వతీ పూజ మరియు వాసవీ పూజ నిర్వహించి ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేయుచున్నాము.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తేదీ 27-2-25 గురువారం సాయంత్రం 6 గంటల లోగా టెక్స్టైల్స్... నందు గానీ,దేవకీ గార్మెంట్ నందుగానీ తమ పేర్లను నమోదు చేసుకోగలరు.పేర్లు నమోదు చేసుకొని పూజా కార్యక్రమానికిహాజరైనవిద్యార్థులకుమాత్రమేఎగ్జామ్‌కిట్స్ ఇవ్వబడును .పూజా కార్యక్రమానికి హాజరగు విద్యార్థులు సరస్వతీ నమస్తుభ్యం శ్లోకం 21 సార్లు ఇంటి దగ్గర రాసుకుని రావలెను.పూజా కార్యక్రమం అనంతరం అల్పాహార విందు కలదు.

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి ఆప్టా మద్దతు...



ఫిబ్రవరి 24 కర్నూలు జిల్లా ప్రతినిధి..ఈరోజు గుంటూరు లోని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యాలయము లో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం - ఆప్టా రాష్ట్ర శాఖ తీర్మానం మేరకు కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల ఆప్టా కార్యవర్గాల నిర్ణయం మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (ఆప్టా) మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర సహ అధ్యక్షుడు ఎం.జి.మెహది రాష్ట్ర కార్యదర్శులు ఎండి ఇస్మాయిల్ , జి.జయరాజు , ఆప్టా విజయవాడ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సదారుతుల్లా బేగ్, ఆప్టా పల్నాడు జిల్లా అధ్యక్షుడు జానీ బాషా, కృష్ణాజిల్లా అధ్యక్షుడు పి.సత్యనారాయణ మూర్తి ,కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ ఆర్. అస్లం ఎండి.అహ్మదుల్లా, తదితరులు పాల్గొని ఆలపాటి రాజా కి మద్దతు ప్రకటించడం జరిగింది.

## ఓం నమః శివాయ.. ఓం నమః శివాయ....

## శివ స్వాములు ఇరుముడితో పాదయాత్ర ఇరుముడి విరామం

పశుపతి, చంద్రశేఖర భూతనాధ 108 నామాలతో దట్టమైన అడవి శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం మారుమ్రా గుతుంది
దేవదాయశాఖ పాదయాత్ర భక్తులకు సలువ పందిర్లు మజ్జిగ, నీరు.క్యూలైన్ భక్తులకు అన్నప్రసాదాలు
పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు భారీ బందోబస్తు ప్రత్యేక నిఘా
వైద్యశాఖ శివ స్వాములకు భక్తులకు అడుగడుగున సేవలు
భక్తుల కోసం అన్నదాతలు అలుపెరుగని సేవలో
పాదయాత్ర శివ స్వాములకు భక్తులకు అటవీశాఖ ప్రత్యేక సూచనలు





. శ్రీశైలం(శ్రీచక్ర) ఫిబ్రవరి 24 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివ స్వాములు భక్తులు ఆది దంపతులను నామస్మరణం తో పాటు పశుపతి,నీలాలోచన, కైలాసనాథ, శ్రీశైల పతి ఓం నమః శివాయ ఓం నమః శివాయ అన్న ఓంకార నాదంతో దట్టమైన అభయ అరణ్యంలో మరియు శ్రీశైల మహా క్షేత్రంలో ధ్వనిస్తుంది. అదేవిధంగా శివునికి వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల్లో శశాంక్, శేఖర్, శశిధర్, శారంగపాణి, శివశంభు, సతీష్, సర్వలోకేశ్వర్, సర్వేశ్వర్, సహస్రభుజ్, సాంబ.శివుని 108 పేర్లను కర్ణాటక మహారాష్ట్ర తెలుగు రాష్ట్రాల ప్రజలు స్మరించుకుంటూ భూమిపై సంచరిస్తున్న రాక్షసులను నాశనం చేసి భక్తులను కాపాడు మహాదేవ మా కుటుంబంలోని ప్రతి ఒక్కరును కాచి రక్షించమని ఆర్తనాదం మారుమ్రోగుతుంది.ఇరు రాష్ట్రాల అన్నదాతలు భక్తుల కొరకు మార్గమధ్యంలో అన్న ప్రసాదాల వితరణ చేసుకుంటూ తమదైన శైలిలో భక్తిని చాటుకుంటూ శివ స్వాముల సేవలు చూసుకుంటున్నారు.వారిదైన భక్తిని చాటుకోవడం మాఘ మాసంలో ప్రత్యేకత. శ్రీశైలం మహా క్షేత్రంలో పాతాళ గంగ వద్ద ప్రతినిత్యం వేల సంఖ్యలో శివ స్వాములు భక్తుల స్నానాలతో పాతాళ గంగకు కొత్త కల తో పాటు పాతాళ గంగ నామస్మరణ మా రు మ్రాగుతుంది. ముఖ్యముగా నంద్యాల జిల్లానంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. ఇతర ఐపీఎస్ అధికారుల పరివేక్షణతో డిఎస్పి ఆర్ఆర్ నాయక్ ఆధ్వర్యంలో అనుక్షణం అడుగడున భక్తులకు శివ స్వాములకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా పోలీస్ శాఖ నాగలూటి, సీతమ్మబా యి, కొచ్చేరువు,భీముని కొలను, కైలాస ద్వారం, సాక్షి గణపతి, పాతాళ గంగ, క్యూలైన్ల వద్ద, కళ్యాణకట్ట వద్ద భక్తుల రాకపోకల వద్ద ప్రత్యేక నిఘ తో ఎలాంటి అవాంఛిన సంఘటనలకు తావు లేకుండా భక్తుల సేవలో పోలీసులు. మార్గంమధ్యలో చెట్టు, పుట్ట, రాయి, రప్ప అనే తేడా లేకుండా కట్టిక నేలపై సేద తీరుతున్న భక్తులకు వారి ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకుని సంబంధిత మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. దేవదాయ శాఖ, అటవీశాఖ అధికారులు సూచనలు, సలహాలు ఇస్తు ప్రత్యేకత చాటుకుంటున్నారు.

## క్రిస్టియన్ల స్వయం ఉపాధికి రాయితీతో కూడిన రుణాలు

### రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ఫిబ్రవరి 24-రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హత కలిగిన లబ్ధిదారులకు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు రుణ రాయితీ కింద రూ. 2.43 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవా ం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 కు ఆర్థిక సంవత్సరానికి గాను క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.4.86 కోట్లు తో స్వయం ఉపాధి ప్రణాళిక అమలు జేయ డానికి నిర్ణయించడం జరిగిం దన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.2.43 కోట్లు రాయితీ కింద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మిగతా రూ.2.43 కోట్లు బ్యాంకుల ద్వారా రుణ రూపంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.×





# సినిమా



## 100 కోట్ల క్లబ్.. వారికి నాగచైతన్య గ్రాండ్ పార్టీ



'తండేల్' సినిమాతో నాగ చైతన్య తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ రికార్డుని సాధించాడు. ఈ చిత్రం అక్కినేని హీరోలలో ఎవరూ సాధించలేని ఘనతను అందుకుంది. బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌తో దూసుకెళ్లిన తండేల్ తాజాగా 100 కోట్ల గ్రాస్‌ను దాటేసింది. ఈ అద్భుత విజయాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు మూవీ టీమ్ ఘనంగా సక్సెస్ పార్టీని నిర్వహించింది. ఫిల్మ్‌నగర్‌లోని పబ్‌లో ఆదివారం రాత్రి ఈ గ్రాండ్ ఈవెంట్ జరిగింది. పార్టీకి సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు హాజరయ్యారు. నిర్మాతలు స్వప్న, నాగవంశీ, అల్లు అరవింద్, బన్నీ వాస్, సుప్రియ, బాపినీడు, దర్శకులు చందు మొండేటి, కార్తీక్ దండు వంటి సినీ ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేశారు. గీతా ఆర్ట్స్ కాంపౌండ్‌కు చెందిన సన్నిహితులు, చిత్ర యూనిట్ సభ్యులు ఈ పార్టీకి హాజరై నాగ చైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. నాగ చైతన్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన తండేల్, ఆయనకు ప్యాన్ ఇండియా క్రేజ్ కూడా తీసుకు వచ్చింది. చందు మొండేటి దర్శకత్వంలో, బన్నీ వాస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి రోజునుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీ కథ, నాగ చైతన్య సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ, దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఈ అన్ని అంశాలు సినిమాను బ్లాక్‌బస్టర్‌గా నిలిపాయి. తండేల్ మొదట 95 కోట్ల గ్రాస్ వసూలు చేసిన అనంతరం కాస్త స్లో అయినట్లు అనిపించింది. కానీ ఆ తరువాత కూడా అదే జోరు కొనసాగుతూ 100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది కేవలం నాగ చైతన్య కెరీర్‌లోనే కాదు, మొత్తం అక్కినేని ఫ్యామిలీ హీరోల్లో ఎవరికీ సాధించని రికార్డు. ఈ రికార్డు సాధించడం చైతన్య ఫ్యాన్స్‌కు పెద్ద సంబరంగా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఇంకా స్ట్రాంగ్‌గా రన్ అవుతుండటంతో మరో రికార్డ్ కూడా అందుకోవడం కష్టమేమీ కాదు. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం, ఈ సినిమాతో నాగచైతన్య తదుపరి సినిమాల రేంజ్ కూడా రన్ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ విజయంతో నాగ చైతన్య తన స్థాయిని మరింత పెంచుకున్నాడనే చెప్పాలి. మొత్తానికి తండేల్ 100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వడం, నాగ చైతన్యకు ఈ ఘనత చేకూరడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఈ విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. చైతు తదుపరి సినిమాలపై కూడా మరింత ఆసక్తి పెరిగింది. నెక్స్ట్ నాగచైతన్య కార్తిక్ దండు సినిమాతో రాబోతున్నాడు.



## దుబాయ్‌లో టాలీవుడ్ తారల సందడి





సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్ సినిమాల్లో నటించకపోయినా సినీ ఇండస్ట్రీకి సంబంధించిన అందరితో ఎంత సన్నిహితంగా ఉంటుందో తెలిసిందే. తాజాగా నమ్రత దుబాయ్ లో జరుగుతున్న ఓ ప్రైవేట్ వెడ్డింగ్ కు వెళ్లింది. ఈ వెడ్డింగ్ కు నమ్రత మాత్రమే కాదు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యారు. టాలీవుడ్ లో ప్రముఖ భక్తి చిత్రాలను నిర్మించిన గ్రూప్ ఛైర్మన్, ం. మహేష్ రెడ్డి కొడుకు పెళ్లి దుబాయ్ లో జరుగుండగా, ఆ పెళ్లికి తెలుగు సినీ తారలతో పాటూ రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్తలు హాజరయ్యారు. దుబాయ్ లో ఎంతో గ్రాండ్ గా జరుగుతున్న ఈ పెళ్లి నుంచి నమ్రత తన సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలను షేర్ చేసింది.ఆ ఫోటోల్లో నమ్రత జూ. ఎన్టీఆర్ తో ఓ ఫోటోను, ఎన్టీఆర్ భార్య లక్ష్మి ప్రణతితో ఓ ఫోటోను పోస్ట్ చేయగా, ఉపాసన, రామ్ చరణ్ జంటతో ఓ పిక్ ను పోస్ట్ చేసింది. అయితే నమ్రతతో పాటూ ఈ పెళ్లికి మహేష్ బాబు వెళ్లకపోయినా వారి కూతురు సితార మాత్రం హాజరైంది. సితారతో పాటూ డైరెక్టర్ సుకుమార్ కూతురు కూడా ఈ పెళ్లికి హాజరైనట్టు నమ్రత షేర్ చేసిన ఫోటోలను బట్టి తెలుస్తోంది. మొత్తానికి దుబాయ్ లో జరుగుతున్న మహేష్ రెడ్డి కొడుకు పెళ్లి ఎంతో గ్రాండ్ గా జరుగుతున్న విషయం నమ్రత ఫోటోలను చూస్తుంటే అర్థమైపోతుంది. టాలీవుడ్ లో రీసెంట్ గా జరిగిన గ్రాండ్ వెడ్డింగ్స్ లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని చెప్తున్నారు. టాలీవుడ్ లోని తారతంతా ప్రస్తుతం ఈ పెళ్లి కోసం దుబాయ్‌లోనే ఉన్నారు.

## హృదయాలు ఒకటయ్యాక కీర్తి అండ్ కో డ్యాన్స్ చూశారా?

స్టార్ హీరోయిన్, నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేష్ రీసెంట్ గా తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది చివరలో వీరు హిందూ, క్రిస్టియన్ రెండు పద్ధతుల్లో వివాహం చేసుకున్నారు. అందుకు సంబంధించిన పిక్స్.. సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే పెళ్లి తర్వాత చాలా రోజుల వరకు మెడలో పసుపు తాడుతో కనిపించి అందరి చేత ప్రశంసలు అందుకుంది కీర్తి సురేష్. ఆ తర్వాత భర్త ఆంటోనీతో అదిరిపోయే ఫోటో షూట్స్ చేసి వావ్ అనిపించుకుంది. పిక్స్ చాలా క్రేజీగా ఉన్నాయని నెటిజన్లు కామెంట్లు పెట్టారు. నెట్టింట వాటిని వైరల్ చేశారు. తాజాగా కీర్తి సురేష్, ఆంటోనీ బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్స్ లో స్టన్నింగ్ పిక్స్ కు పోజులిచ్చారు. వాటిని రీసెంట్ గా పోస్ట్ చేశారు. అదిరిపోయే క్యాప్షన్ ఇచ్చారు. మేము మా హృదయాలు ఒకటయ్యాక డ్యాన్స్ చేశాం అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆ పిక్స్.. నెటిజన్లను తెగ ఆకట్టుకున్నాయి. ఫోటోస్ వేరే లెవెల్ లో ఉన్నాయని చెబుతున్నారు. ఒక్కో ఫోటో ఓ రేంజ్ లో ఉందని కొనియాడుతున్నారు. స్లీవ్ లెస్ గౌన్ లో కీర్తి.. సూపర్ గురూ అని చెబుతున్నారు. బ్యూటీ ఆఫ్ ఎవర్ అని ఆకాశానికెత్తేస్తున్నారు. ఫ్యూచర్ లో మరింత హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెబుతున్నారు. మంచి బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకోవాలని ఆకాంక్షిస్తున్నారు నెటిజన్లు. ఇక వీరి లవ్ స్టోరీ విషయానికొస్తే.. 12వ తరగతి చదువుతున్నప్పుడు ఆంటోనీతో ప్రేమలో పడింది కీర్తి సురేష్. ఆమె కన్నా ఆంటోనీ ఏడేళ్ల పెద్ద. అలా 15 ఏళ్ల నుంచి ఇద్దరూ లవ్ చేసుకుంటున్నారు. 2010లో ఆంటోనీ ఆమెకు ప్రపోజ్ చేశారు. ఆ తర్వాత 2016 నుంచి ఫుల్ స్ట్రాంగ్ గా మారింది వారి రిలేషన్. ఆంటోనీ ఓ ప్రామిస్ రింగ్ కూడా గిఫ్ట్ గా ఇచ్చారు. ఆ రింగ్.. పెళ్లి వరకు కీర్తి చేతికి అలాగే ఉంది. ఆమె నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్ ను చూడొచ్చుట. ముఖ్యంగా పెళ్లి ఫిక్స్ అయ్యే వరకు కూడా లవ్ మ్యాటర్ సీక్రెట్ గా ఉంచాలని ఫిక్స్ అయ్యారు. కానీ ఇండస్ట్రీలో కొందరు అంటే సమంత, విజయ్ తదితరులకు ఆ విషయం తెలుసు. 022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. 2024లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అలా రీసెంట్ గా కీర్తి తమ లవ్ స్టోరీని చెప్పుకొచ్చింది.



## వారసులు ఇప్పటికైనా శాంతిస్తారా?

ఇటీవల రిలీజ్ అయిన 'ఛావా' భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. 10 రోజుల్లోనే చిత్రం 300 కోట్ల వసూళ్లతో రికార్డు చిత్రాల వరుసలో నిలిచింది. ఇక ఈ సినిమా తెరకెక్కించిన లక్ష్మణ్ ఉటేకర్ ను అయితే కీర్తించని వారు లేరు. అతడి పని తనాన్ని ప్రశంసిస్తూ దేశ వ్యాప్తంగా హిందువులంతా సందేశాలు పంపిచారు. గొప్ప సినిమా తీసాడని...దేశానికి ఇలాంటి దేశ భక్తి భావం గల సినిమాలు అవసరమని ప్రశంసించారు. అయితే ఈ సినిమా విషయంలో లక్ష్మణ్ ఉటేకర్ కొన్ని విమర్శలు కూడా ఎదుర్కున్న సంగతి తెలిసిందే. సినిమాలోని తమ పూర్వీకులు గన్వోజీ, కన్హోజీ షిర్కేలను అవమానించారని



షిర్కే వారసులు ఆరోపించారు. సినిమాలో తమ కుటుంబ గౌరవాన్ని దెబ్బ తీసారని, 100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని షిర్కే వారసులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆరోపణలపై లక్ష్మణ్ స్పందించారు.తనుకు ఎవరి మనోభావాలు కించ పరిచే ఉద్దేశం లేదన్నారు. అలా ఎవరైనా ఇబ్బంది పడితే క్షమించాలని కోరారు. సినిమాని వలం సినిమాగా చూడాలని...వ్యక్తిగతంగా భావించొద్దని విజ్ఞప్తి చేసారు. మరి ఈ మాప ణలతో షిర్కే వారసులు శాంతిస్తారా? లేదా చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతారా? న్నది చూడాలి. బాలీవుడ్ లో చారిత్రాత్మక సినిమాలు తీసిన సమయంలో ఇలాంటి ర్శలు, హెచ్చరికలు సహజమే. 'జోదా అక్బర్', 'మొహంజదారో', 'పద్మావత్' లాంటి సినిమాలు రిలీజ్ అయిన సమయంలో కూడా ఆ చిత్రాల దర్శకులు చాలా విమర్శలు ఎదుర్కున్నారు. సినిమాలో వివాదాస్పద సన్నివేశాలు తొలగించా లని...మనోభావాలు దెబ్బ తిన్న వేళ క్షమాపణలు చెప్పాలనే డిమాండ్లు వ్యక్తమయ్యాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**